పెహల్గాం దాడి పిరికిపంద చర్య | కోడిమాల శ్రీనివాసరావు, ఠాగూర్ రతన్ సింగ్




2లో..


# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 189
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
ఏప్రిల్ 25, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net





# అచ్చొచ్చిన.. ఓరుగల్లు

- కేసీఆర్ సెంటిమెంట్ గా మారిన పోరుగడ్డ
- ఉద్యమ సమయంలోనూ బ్రహ్మరథం
- అధికారంలోకి రావడంలో కీలక భూమిక
- ముఖ్య ప్రకటనలన్నీ ఈ గడ్డపైనుంచే
- ప్రతీ ఎన్నికకు ముందు ఇక్కడే భారీ బహిరంగ సభ

బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కు ఓరుగల్లు అచ్చొచ్చిన ప్రాంతం. అందుకే కేసీఆర్ ఏది మొదలు పెట్టినా ఇక్కడ బహిరంగ సభ ఏర్పాటు చేయడం, ఇక్కడినుంచే కీలక ప్రకటన చేయడం సెంటిమెంట్ గా మారింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా 2001లో ఊపిరి పోసుకున్న టీఆర్ఎస్ ఇక్కడినుంచే సమర శంఖారావం పూరించింది. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇచ్చిన ప్రతి పిలుపును తూచా తప్పకుండా పాటించడంలో ఓరుగల్లు ముందు వరుసలో నిలిచింది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ రెండు సార్లు అధికారంలోకి రావడంలోనూ కీలక భూమిక పోషించింది. ఉద్యమంలోనైనా, పార్టీ పరంగానైనా బీఆర్ఎస్ పనైపోయిందన్న ప్రతీ సారి వరంగల్ సభతోనే ఊపు వచ్చేది. స్థానికంగా పట్టు సాధిస్తే తిరిగి అధికారంలోకి రావడం ఈజీగా భావిస్తున్న బీఆర్ఎస్ త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి పార్టీకి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని కేసీఆర్ భావిస్తున్నారు. 2004లో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు వరంగల్ జిల్లాలోని పరకాలలో నిర్వహించిన భారీ బహిరంగ సభతో బీఆర్ఎస్ సత్తా చాటింది. ఇదే సెంటిమెంట్ కొనసాగించి రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు ఓరుగల్లు కేంద్రంగా రజతోత్సవ సభ నిర్వహిస్తున్నారు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు2లో..



8లో..

## నీడతెరల ఏర్పాటు

- నగర మేయర్ గుండు సుధారాణి
- అదాలత్ ప్రాంతంలో క్షేత్ర స్థాయి పరిశీలన

## అంబేద్కర్ పై మొసలి కన్నీరు

- ఆయనను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ దే
- ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య



8లో..



## ఆ సభను బహిష్కరించండి

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

మాయ మాటలతో వరంగల్ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు వస్తున్న బీఆర్ఎస్ నాయకులను, వారు రజతోత్సవ సభ పేరిట ఏర్పాటు చేసిన సభను బహిష్కరించాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎర్రబెల్లి స్వర్ణ, గుండు సుధారాణి, భట్టి శ్రీనివాస్, పులి అనిల్ తో కలిసి నాయిని పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

–వరంగల్ వాయిస్, హనుమకొండ

# అచ్చొచ్చిన.. ఓరుగల్లు

- కేసీఆర్ సెంటిమెంట్ గా మారిన పోరుగడ్డ
- ఉద్యమ సమయంలోనూ బ్రహ్మరథం
- అధికారంలోకి రావడంలో కీలక భూమిక
- ముఖ్య ప్రకటనలన్నీ ఈ గడ్డపైనుంచే
- ప్రతీ ఎన్నికకు ముందు ఇక్కడే భారీ బహిరంగ సభ




**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ఓరుగల్లు గడ్డ పోరాటాల అడ్డ.. ఉద్యమాల ఖిల్లా.. బీఆర్ఎస్ కు సెంటిమెంట్ గా మారిన ఈ ప్రాంతంపై కేసీఆర్ ప్రత్యేక ఫోకస్ పెట్టారు. పొలిటికల్ గా తిరిగి ఆక్టివ్ అయ్యేందుకు బీఆర్ఎస్ రజతోత్సవ సభను వేదికగా మార్చుకున్నారు. భారీ బహిరంగ సభనుంచే తిరిగి సమర శంఖం పూరించేందుకు స్కెచ్ వేశారు. ఉద్యమంలోనైనా, పార్టీ పరంగానైనా బీఆర్ఎస్ పనైపోయిందన్న ప్రతీ సారి కేసీఆర్ కు ఓరుగల్లు అండగా నిలిచింది. ఇక్కడ నిర్వహించే బహిరంగ సభకు బ్రహ్మరథం పట్టి కొత్త ఊపును అందించారు.

### సెంటిమెంట్..

గులాబీ పార్టీ రెండు సార్లు అధికారంలోకి రావడంలో ఓరుగల్లు కీలక భూమిక పోషించింది. బీఆర్ఎస్ తొలి భారీ బహిరంగ సభ సింహగర్జనను కూడా హనుమకొండలోనే నిర్వహించారు. 2014 ఎన్నికలకు ముందు వరంగల్ లో భారీ బహిరంగ సభను నిర్వహించారు. రైతుబంధు స్కీం మొదలు పెట్టాక ఓరుగల్లులోనే భారీ రైతు సభ కూడా పెట్టారు.
2018 ఎన్నికల తర్వాత మరో భారీ బహిరంగ సభను కూడా ఇక్కడే నిర్వహించారు. కేసీఆర్ కీలక ప్రకటణలన్నీ ఈ గడ్డపైనుంచే చేశారు. 2023 ఎన్నికలకు ముందు కూడా ఓరుగల్లులోనే భారీ బహిరంగ సభ నిర్వహించినా వర్కవుట్ కాలేదు. గత ఎన్నికల్లో జనగామ మినహా అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైంది. రెండు ఎంపీ స్థానాలను కూడా కోల్పోయింది.

### స్థానిక ఎన్నికలపై నజర్..

2004లో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు పరకాలలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. అప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటింది. ఇప్పుడు కూడా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు వరంగల్ జిల్లాలో సభను నిర్వహిస్తున్నారు. వరంగల్ సెంటిమెంట్ కలిసివచ్చి పార్టీకి పునఃర్వైభవం వస్తుందని గులాబీ శ్రేణులు ఆశిస్తున్నారు. స్థానిక సంస్థల్లో సత్తా చాటితే ఇక బీఆర్ఎస్ కు తిరుగుండదని భావిస్తున్నారు.

### సర్వం సిద్ధం..

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిపాలై నిస్తేజంలో ఉన్న బీఆర్ఎస్ కు ఓరుగల్లు నుంచి కేసీఆర్ ఊపిరులూదనుకుంటున్నారు. అందుకే ఇక్కడినుంచి సమరశంఖారావం పూరించేందుకు సిద్ధపడుతున్నారు. బీఆర్ఎస్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పది లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు పార్టీ శ్రేణులుసర్వం సిద్ధం చేస్తున్నారు. 1500 ఎకరాల్లో ఏర్పాటు చేసిన సభకు రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు. ఎలాగైనా సభ సక్సెస్ చేయడం ద్వారా బీఆర్ ఎస్ సత్తా చాటేందుకు ప్రణాళికలు రూపొందించారు.

## వాకర్స్ నివాళి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాశ్మీర్ లోని పహల్ గాంలో హిందువులపై ఉగ్రమూకలు జరిపిన మారణకాండను నిరసిస్తూ శుక్రవారం భద్రకాళి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఉదయం తమ నడకను పూర్తి చేసిన అనంతరం వాకర్స్ బండ్ పై మృతులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పర్యాటకులను మట్టుబెట్టడంపై మండిపడ్డారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కె.సంపత్ రావు, బండ రమేష్, దశరథం, జిన్న సుధాకర్, బోయిన రవి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్బిట్రేషన్ పూర్తయింది

### ⇒ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో శుక్రవారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేలో భూములు కోల్పోయిన గీసుకొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామ రైతులతో జిల్లా కలెక్టరేట్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఆర్బిట్రేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతుల ఆర్బిట్రేషన్ పూర్తయిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ ఆర్బిట్రేషన్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, గీసుకొండ తాహసీల్దార్ రియాజుద్దీన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## దోమలను అరికట్టేందుకు చర్యలు

### ⇒ కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** దోమలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రటించారు. స్థానికంగా జరుగుతున్న ఫాగింగ్ ను ఆయన పరిశీలించారు. ఇంటిలోని చెత్తా, చెదారం డ్రైనేజీలలో వేయడంతో మురుగునీరు బయటికి వెళ్లక అక్కడే నిల్వ ఉంటుందని, దీంతో ఆయా ప్రాంతాల్లో దోమలు ఉద్భవించి ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్నాయన్నారు. మహానగర పాలక సంస్థ మలేరియా విభాగం ద్వారా ఉర్సు దర్గా, బొడ్రాయి, గాంధీ బొమ్మ, కుమ్మరివాడ, ఠాకూర్ విద్యా మందిర్ ప్రాంతాల్లో ఆటో ద్వారా ఫాగింగ్ చేసే విధానాన్ని కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే మనకు ఎటువంటి వ్యాధులు దరిచేరవని ఆయన తెలిపారు. పరిశుభ్రత ఉన్న ప్రాంతాల్లో ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరుపల్ల గౌతం పాల్గొన్నారు.




## పెహల్గాం దాడి పిరికిపంద చర్య

### ⇒ కోడిమాల శ్రీనివాసరావు, ఠాగూర్ రతన్ సింగ్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కాశ్మీర్ లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ,ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక పర్యాటకులకు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ స్థానిక ఏవీవీ జూనియర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. ఇది పిరికిపంద చర్య అంటూ ఖండించారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయక పర్యాటకులపై దాడి అతి నీచమైనదని దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. భారత ప్రభుత్వానికి మేము అండగా ఉంటామని మరి ఈ దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని కోడిమాల శ్రీనివాసరావు, ప్రముఖ పర్యావరణవేత్త ఠాగూర్ రతన్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు సీహెచ్ రమణ, అఖిల్, దేవిశ్రీ ప్రసాద్ సాకేత్, సాయి హర్షిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, ఏప్రిల్ 25, 2025

# 30 నుంచి శ్రీ శ్వేతార్క మూల గణపతి 27వ వసంతోత్సవం

## ➲ ఐదు రోజుల పాటు వైభవంగా వేడుకలు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** స్వయంభు శ్రీ శ్వేతార్క మూలగణపతి స్వామి వారి 27వ వసంతోత్సవ–కళ్యాణోత్సవాలను ఈ నెల 30 నుంచి వచ్చే నెల 4వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వైదిక నిర్వాహకుడు రాధా కృష్ణ శర్మ, పరిపాలన నిర్వాహకుడు సాయికృష్ణ శర్మ, ఆలయ చైర్మన్ వెంకటేశ్వర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలయ వైదిక నిర్వాహకులు రాధా కృష్ణ శర్మ, పరిపాలన నిర్వాహకుడు సాయికృష్ణ శర్మలు మాట్లాడుతూ పూజా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మే 2న స్వామి వారి పుట్టిన రోజు సందర్భంగా విశ్వరూప దర్శనం, మే 4న సిద్ధి, బుద్ధి శ్వేతార్క గణపతి మహ కళ్యాణోత్సవం రాజపట్టాభిషేకం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 30 నుంచి మే 4 వ తేదీ వరకు 5 రోజుల పాటు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. ప్రత్యేకంగా మే 2న మొట్టమొదటి సారిగా శ్రీ స్వామివారికి గజారోహణ కార్యక్రమం చేపట్టి కాజీపేట పుర వీధులలో ఊరేగించనున్నట్లు తెలిపారు. ఈ ఐదు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాలు పెద్దఎత్తున దేవాలయం తరపున దేవాలయంతో పాటు దేశ, విదేశాలలో భక్తులు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఈ వేడుకల సందర్భంగా దేవాలయంలో డాక్టర్ సరిత ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే వేడుకలను భక్తులు, స్థానికులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. అలాగే, ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ తనకు కాజీపేట శ్వేతార్క దేవాలయంతో వీడదీయలేని అనుబంధం ఉందని, దేవాయలంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని ప్రకటించారు. అనంతరం శ్రీ శ్వేతారక మూలగణపతి స్వామి వారి 27వ వసంతోత్సవ–కళ్యాణోత్సవాలకు సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సదానందం, తుమ్మ శ్రీనివాస్, పూజారులు, ఆలయ సిబ్బంది, భక్తులు హాజరయ్యారు.

# వడదెబ్బ మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్:** రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురై మృతి చెందుతున్న నిరుపేద కూలీ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత ఎండల తీవ్రత వల్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, వ్యవసాయ పనులు, చిన్న వ్యాపారాల కోసం లేదా ఇతర కూలి పనులకు వెళ్లినవారు ప్రతిరోజూ పదుల సంఖ్యలో వడదెబ్బకు బలవుతున్నారు. ఈ తరహా విషాదాలను నివారించేందుకు ప్రభుత్వమే ముందడుగు వేయాలని కోరుతూ, గ్రామీణ ఉపాధి హామీ పనులు ఉదయం 10 గంటల లోపు లేదా సాయంత్రం 4 గంటల తర్వాత నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే, పని చేసే చోట మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, నీడ కోసం టెంట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడదెబ్బ కారణంగా మరణించిన ప్రతి నిరుపేద కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా (పరితాప భృతి) చెల్లించాల్సిందిగా ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా వెంకట్రాములు సూచించారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి

## బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని ఆత్మకూరు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ లో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాయరాకుల రవీందర్ (డీఆర్) అధ్యక్షత కార్యకర్తల సమమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాట్లాడుతూ 27 ఆదివారం జరుగబోయే రజతోత్సవ మహా సభకు ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల నుంచి స్వచ్ఛందంగా 2500 మంది హాజరవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు విరక్తి చెందారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా సరిగా నెరవేర్చలేదని ప్రజలు అగ్రహంతో ఉన్నారన్నారు. ఈ సమావేశంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సావురే రాజేశ్వర్ రావు, పెద్దాపూర్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ నాగనబోయిన సాంబయ్య, మాజీ ఉప సర్పంచి కక్కేర్ల సుధాకర్ గౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ బత్తిని వంశీ గౌడ్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు వనపర్తి శ్రీధర్, చల్లా వీరాభిమాని వేల్పుల గణేష్, నమిండ్ల రాజ్ కుమార్, కందికొండ నరేష్, ఎలుకటి బాలరాజు, వనపర్తి ప్రదీప్, కొత్త భిక్షపతి పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను తరిమికొడదాం

## ● బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు వేణుగోపాలస్వామి ఆలయం నుంచి ఆత్మకూర్ కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ ఊరేగింపు చేసి దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు హాజరై మాట్లాడుతూ దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గాంలో ముస్లింలు లేరని తనిఖీ చేసిన తర్వాత ఇస్లామిక్ ఉగ్రవాదులు పర్యాటకుల ఐడీ కార్డులు చూసి, ఇంకా నిర్ధారణ కోసం వారి ప్యాంట్ విప్పి చూసి హిందువులని నిర్ధారించుకున్న తర్వాత వాళ్లను కాల్చి చంపేశారు. ఈ దేశంలో ఉన్న కొంతమంది ముస్లింలు మాత్రం హిందువులపై దాడులు జరిగితే మాత్రం స్పందించరు. అదే పాలస్తీనాలో దాడులు జరిగితే మాత్రం రోడ్డున ఎక్కి ధర్నాలు నిరసనలు చేస్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు, కిసాన్ మోర్చా నియోజక వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల రవి, ఆర్టీఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్, మాజీ అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు, మాజీ జడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు భయ్యా రమరాజు, మానగాని శంకర్, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, భయ్యా పైడి, పూజారి రవీందర్, రవ్వ శివప్రసాద్, రేచర్ల నరేష్, ముద్దేర గోపాల్, పీసాల సాంబయ్య, భయ్యా శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, మాచర్ల స్వామి, లకిడే నాగరాజు, బత్తిని వీరస్వామి, కోరుకొప్పుల ప్రశాంత్, బలవంతుల శ్రీకాంత్, జిల్లెల్ల రజనీకాంత్, బోరిగం వీరన్న, పెండ్లి సుమన్, జక్కుల మహేందర్, వెల్దె శివ శంకర్, ఎర్రం రాంబాబు, నామాని అయిలయ్య, మన్నెం రాజిరెడ్డి, బండి శ్రావణ్ కుమార్, భయ్యా సదానందం, బలబద్ర సాయిరాం, ఊకంటి శ్రీనివాస్ రెడ్డి, కనుగుల గోపి, తోట మల్లేశం, భయ్యా అఖిల్, గండి సాయి ప్రీతమ్, భయ్యా మాలగం, వివిధ గ్రామాల కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ శివ మార్కండేయ స్వామి శ్రీ ద్వాదశ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 30 నుంచి ఏప్రిల్ 3 వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు చైర్మన్ భాషని సూర్యప్రకాష్ తెలిపారు. శుక్రవారం ఆలయ ఆవరణలో ఆహ్వాన పత్రికను మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, చైర్మన్ భాషని సూర్యప్రకాష్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు వనం సదానందం, వై.రామచంద్ర రెడ్డి, శివం నాయుడు, ఆలయ పూజారి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# పహల్గం ఘటన పిరికిపంద చర్య

## కాంగ్రెస్ నేత దూదిపాల బుచ్చిరెడ్డి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** జమ్మూకాశ్మీర్ లోని పహల్గంపై ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అభివర్ణించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి దాడికి నిరసనగా అంబేద్కర్ సెంటర్ లో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి దాడులతో భారతీయ స్ఫూర్తిని దెబ్బతీయలేరన్నారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కోరారు. భారతీయులందరూ సంఘటితంగా నిలవాల్సిన సమయం ఇదన్నారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్ల చక్రపాణి, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, రఫీ, నిమ్మల రమేష్, కొమ్ముల భాస్కర్, మారపల్లి రాజేందర్, రాజు, కట్టయ్య, మస్క కుమార్, జగన్ వీరన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, రామన్నపేట:** డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్, డాన్ బాస్కో నవజీవన్, వరంగల్ సంయుక్తంగా ఖిలా వరంగల్ మండలంలోని నల్లకుంట గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరం ప్రధానంగా ఇటుక బట్టిలలో నివసిస్తున్న వలస కార్మికుల కోసం నిర్వహించబడింది. అక్కడ బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 300 మంది కార్మికులు, వారి కుటుంబాలు నివసిస్తున్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి జ్వరాలు, శ్వాస సంబంధిత సమస్యలు, శరీర నొప్పులు, జీర్ణకోశ సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించబడ్డాయి. అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయబడ్డాయి. ఈ సందర్భంగా వలస కార్మికులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సూచనలు అందించబడ్డాయి. భోజనం ముందు చేతులు శుభ్రంగా కడుకుకోవడం, ఎండ నుంచి రక్షణగా తలపై రుమాలు ధరించడం వంటి సాధారణ జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై మార్గదర్శకతనిచ్చారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఏ.రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో, డాన్ బాస్కో నవజీవన్ సంస్థ వరంగల్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ పి.సంతోష్ కుమార్, సిబ్బ్యులు రాజు, శారద, ఉల్లాస, అవినాష్ లతో కలిసి విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరానికి బ్రిక్లిన్స్ యజమానులు మల్లేశ్, యాకుబ్ తమ పూర్తి సహకారాన్ని అందించారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వ్యవసాయ ఆధారిత రంగాల కూలీలకు ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం క్షేత్ర సీనియర్ కార్యకర్త పోరండ్ల భానుమతి ఆధ్వర్యంలో చల్ల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం భానుమతి మాట్లాడుతూ వేసవి కాలంలో వీపరీతమైన ఎండల దృష్ట్యా మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్నటువంటి కూలీల దాహాన్ని తీర్చడానికి, వడదెబ్బ తగలకుండా ఉండటానికి ప్రజ్వల్ నుంచి మజ్జిగ ప్యాకెట్లను అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వ్యవసాయ రంగంలో పని ఒత్తిడికి గురికావడం వల్ల మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి గురైనటువంటి సందర్భాలలో తప్పకుండా వేసవికాలంలో చల్లటి నీళ్లను కానీ, పండ్ల రసాలు కానీ, మజ్జిగ ప్యాకెట్లు కానీ, నిమ్మరసం లాంటివి తిసుకోవాలన్నారు. శరీరానికి వడదెబ్బకు తగులకుండా తలపై చల్లని వస్త్రాన్ని పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, వేణు, రాజేందర్, సందీప్, కిషన్ రావు, బక్కయ్య, కూలీలు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను చరిత్రలో నిలిచేలా విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు దురిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సుమారు 1300 ఎకరాల సువిశాల ప్రదేశంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చకచకా కొనసాగుతున్నాయని వెంకటేష్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.

# మే 17న జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు

**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు మే 17న జరుగుతాయని అసోసియేషన్ అధ్యక్షుడు మెరుగు దేవరాజు, ప్రధాన కార్యదర్శి యంసాని కృష్ణ, కోశాధికారి దోర్నాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు గాను రిటర్నింగ్ అధికారులుగా కాముని శ్రీనివాస్ బాబు, లగిశెట్టి కృష్ణమూర్తిలను నియమించినట్టు వారు తెలిపారు. సూర్యాపేట రోడ్డులోని కెమిస్ట్స్ భవనంలో జరిగే ఈ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి పదవుల కోసం జరిగే ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ మే 15న ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని వారు తెలిపారు. కె ఎన్ ఫార్మసీలో నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ 16న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికలు 17న ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భవనంలో జరుగుతాయని తెలిపారు.

# 27న జాబ్ మేళాను సద్వినియోగించుకోండి



**వరంగల్ వాయిస్, గణపురం :** ఈనెల 27న భూపాలపల్లి పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాలులో నిర్వహించే మెగా జాబ్ మేళాకు హాజరై మండల నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి ప్రయోజనం పొందాలని ఎంపీడీవో భాస్కర్ కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెగా జాబ్ మేళాకు చాల మంది యువత మండలం నుంచి తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. నమోదు చేసుకున్నవారు 27న ఉదయం ఏడు గంటలకు తమ తమ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్దకు చేరుకొని ఏర్పాటు చేసిన ఉచిత అల్పాహారం తీసుకొని అలాగే ప్రభుత్వం కల్పించిన వాహనం ద్వారా మెగా జాబ్ మేళాకు హాజరై ప్రయోజనం పొందాలని ఎంపీడీవో భాస్కర్ వివరించారు.

# భూ భారతి చట్టం రైతులకు ఓ వరం

◆ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, రేగొండ/కొత్తపల్లిగోరి :** భూ భారతి చట్టంతో రైతుకు ఎంతో మేలు జరుగుతుందని, ఇది రైతులకు ఓ వరం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక, కొత్తపల్లిగోరి మండలంలోని చిన్నకోడెపాక రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రెవెన్యూ అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. అంతకుముందు భూ భారతి చట్టం అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్డ్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని, తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డీఓ, ఆర్డీఓ నుంచి కలెక్టర్, కలెక్టర్ నుంచి భూ ట్రిబ్యునల్ నకు వెళ్లడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ నమూనా ఇంటి పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడున్న అధికారులకు, గుత్తేదారుకు పలు సూచనలు చేశారు. ఇంటి నిర్మాణ పనులకు నాణ్యతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 54 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.22,25,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, రైతులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు ఆలస్యం కావద్దు

➲ ఓపీఎంఎస్ లో వెనువెంటనే వివరాలు నమోదవ్వాలి
➲ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు
➲ ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్ష



**వరంగల్ వాయిస్, జనగామ :** ధాన్యం కొనుగోలు ప్రక్రియ పైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీఓ లు, పీడీడీ ఆర్డీఓ, డీఎం సివిల్ సప్లయి, డీసీఎస్ఓ, డీసీఓ, తహసీల్దార్లు, వ్యవసాయ, మార్కెటింగ్, డీపీఎమ్, ఏపీఎం తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో శుక్రవారం జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రతీ కేంద్రాన్ని సమీక్షిస్తు ఏ కేంద్రానికి ఎంత ధాన్యం వచ్చింది, ఇప్పటి వరకు తేమ శాతం వచ్చి కొనుగోలు అయిన ధాన్యం వివరాలను, నమోదు చేసిన ఓపీఎంఎస్ వివరాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేసి, ఓపీఎంఎస్ లో వివరాలను నమోదు చేసి ట్యాగ్ చేసిన మిల్లుకు తరలించాలన్నారు. తేమ శాతం వచ్చిన కూడా ధాన్యం కొనుగోలు చేయకపోయినా, కొనుగోలైన ధాన్యం వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయకపోయినా చర్యలు తప్పవన్నారు. అలాగే కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన ప్రతీ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తూ ఉండాలని, ప్రతీ రోజు అన్ని కేంద్రాలలో రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా.. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు. రైతులు ఆరుగాలం కష్ట పడి పండించిన ధాన్యం అకాల వర్షాల నేపథ్యంలో తడవకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. తేమ శాతం వచ్చినా కొనుగోలు జరగకపోతే సంబంధిత కేంద్ర నిర్వాహకులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గత సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగిందని, ఈసారి కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు సాఫీగా జరగాలని కలెక్టర్ తెలిపారు.

# సాఫ్ట్ బాల్ క్రీడకు పెరుగుతున్న ఆదరణ

■ క్రీడాకారుల ఎంపికలో పెరిగిన పోటీ
■ పెరుమాండ్ల సాంబమూర్తి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాఫ్ట్ బాల్ క్రీడ దూసుకెళుతుందని హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి తెలిపారు. హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో శుక్రవారం జరిగిన జూనియర్ బాలుర, బాలికల జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడాకారుల జట్ల ఎంపిక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరంగల్ జిల్లాలో సాఫ్ట్ బాల్ క్రీడా సంఘం ఏర్పడినప్పటి నుంచి సాఫ్ట్ బాల్ క్రీడాకారుల నైపుణ్యాలను మెరుగు పరిచే కార్యకలాపాలను చేపట్టిందని వివరించారు. ఇతర క్రీడలతో పోలిస్తే.. నానాటికి ఆదరణ పెరుగుతుండడంతో సాఫ్ట్ బాల్ క్రీడాకారుల ఎంపికలో పోటీ పెరిగిందన్నారు. అంతకుముందు హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ తాబేటి రాజేందర్ మాట్లాడుతూ విద్యా, ఉద్యోగాల్లో క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో సాఫ్ట్ బాల్ క్రీడా నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. మే 2 నుంచి 4వరకు జగిత్యాలలో రాష్ట్రస్థాయి బాలికల పోటీలను నిర్వహించనున్నారని తెలిపారు. అంతకుముందు సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు, సాఫ్ట్బాల్ సంఘం బాధ్యులు సాంబయ్య అకాల మరణానికి చింతిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్బాల్ క్రీడా సంఘం బాధ్యులు, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్ లు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, ఏప్రిల్ 25, 2025

# విద్యతో పాటు జాతీయ భావజాలం పెంపోందించాలి

## ఏబీవీపీ ప్రాంత ప్రముఖ్ మాసాడి బాపురావు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** హనుమకొండ బాలసముద్రంలోని సామా జగన్మోహన్ స్మారక భవన్‌లో, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ), సామా జగన్మోహన్ మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత ఎప్ సెట్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం ఆదివారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏబీవీపీ ప్రాంత ప్రముఖ్ మాసాడి బాపురావు మాట్లాడుతూ, విద్యతో జాతీయ భావజాలాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, విద్యార్థి పరిషత్ దేశాభివృద్ధి కోసం కృషి చేస్తున్న విద్యార్థి సంఘాలలో అగ్రగామిగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేశభక్తి, సమాజం పట్ల బాధ్యత అనే విలువలతో విద్యార్థులను తయారు చేయడంలో ఏబీవీపీ పాత్ర ప్రముఖమని, కేవలం ఆందోళనలు, పోరాటాలకే పరిమితమవకుండా విద్యార్థుల శ్రేయస్సు కోసం నిర్మాణాత్మక కార్యక్రమాలను కూడా చేపడుతోందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ సీఐ సతీష్, డాక్టర్ భగీరథ్, ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, వరంగల్ విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ ఏలేటి నాగరాజు తదితరులు మాట్లాడారు. అంతేకాక, ఉచిత శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు విజయం సాధించి ఉత్తమ కళాశాలల్లో చేరాలని ఆకాంక్షిస్తూ, వారి భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ విభాగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుంట హర్షవర్ధన్, ప్రాంత కార్య సమితి సభ్యులు ఆరెపల్లి సుజిత్, కొత్తపల్లి సుధాకర్, ఉపాధ్యాయులు శ్రీదేవి, రోహిణి, సంజీవ్, ప్రశాంత్, చంద్రశేఖర్, రాజేంద్ర చారి, ప్రసాద్, శ్రీనివాస్, జోనల్ ఇంచార్జిలు హరిచరణ్, శ్రీకాంత్, ప్రవిజ్ఞాన్ పాల్గొన్నారు.

# కరపత్రాలు పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యుడు నన్నపునేని నరేందర్ అదేశాల మేరకు ఈ నెల 27న బీఆర్ఎస్ చలో వరంగల్ రజతోత్సవ మహాసభ సందర్భంగా 20వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇక్బాల్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి క్రాస్ రోడ్డులో జరిగే మహా సభకు 20వ డివిజన్ కాలనీ సభ్యుల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి మహా సభకు రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మంద రమేష్ మహమూద్, హైమద్, సుజన, లింగయ్య దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపేతే చర్యలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడుగురు మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై జువెనైల్ కోర్టులో చార్జిషీట్స్ ఫైల్ చేయగా ఆ మైనర్ బాలురను జువెనైల్ మేజిస్ట్రేట్ ఒక రోజు బాలల అబ్జర్వేషన్ హోమ్ కు తరలించారు. ఇకపై వాహనాలు నడిపే మైనరర్లను పట్టుకొని ఛార్జ్ షీట్ ఫైల్ చేసి కోర్టు ముందు హాజరు పరచడం, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయడం జరుగుతుందని వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.రామకృష్ణ తెలిపారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం రూ.1000 జరిమాన విధించారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులో 32మందిని హాజరుపరుచగా శివరాత్రి సారయ్యకు రెండు రోజుల జైలు శిక్ష, దారవత్ సురేష్ కు ఏడు రోజుల జైలు శిక్ష పడగా, హుజురాబాద్ సబ్ జైలుకు తరలించి, మిగతా 30మందికి రూ.32,900 జరిమానా విధించినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

# సామాజిక శాస్త్ర పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానానిది కీలక పాత్ర



**వరంగల్ వాయిస్, కేయూ :** "సామాజిక శాస్త్ర పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుంది" అని ప్రభుత్వ పాలన విభాగ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్.పింగళి నరసింహారావు అన్నారు. శుక్రవారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో, విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం" ఐదో రోజున విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. పింగళి నరసింహారావు "మెథడ్స్ ఆఫ్ డాట కలెక్షన్" అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు అబ్జర్వేషన్, ఇంటర్వ్యూ, క్వశ్చనేర్ అనే వివిధ రకాల పద్ధతులు ద్వారా సమాచారాన్ని క్షేత్రస్థాయి నుంచి సంగ్రహించవలసి వస్తుందన్నారు. ప్రస్తుత తరుణంలో సామాజిక శాస్త్ర పరిశోధనలో ఇంటర్నెట్, సాంకేతిక పరిజ్ఞానం, విషయపరిజ్ఞానాన్ని ఒక క్రమ పద్ధతిలో క్రోడీకరించడానికి దోహదం చేస్తున్నాయని తెలియజేశారు. ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, చీకటి శ్రీను. బుర్రి ఉమాశంకర్, డా.ఓడ్డేపల్లి మోహన్, డా.బండిశ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఛాంపియన్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో లేతకారి రమ్య రాజబాబు ఆధ్వర్యంలో, స్వర్గీయ లేతకారి మల్లయ్య జ్ఞాపకార్థంగా "కాళేశ్వరం ఛాంపియన్స్ క్రికెట్ టోర్నమెంట్" శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, జిల్లా మైనార్టీ నాయకులు జానీ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, క్రీడలు యువతకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని అందించడమే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని కలిగించడంలో కూడా ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీను బాబు యువతకు అండగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిట్టూరి నగేష్, ప్రచార కమిటీ అధ్యక్షుడు షకిల్, యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, హైదర్, స్థానిక క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితం సంతృప్తినిచ్చింది

## కేయూ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య



**వరంగల్ వాయిస్, కేయూ :** "ఉద్యోగ జీవితం సంతృప్తిని ఇచ్చింది" అని కాకతీయ యూనివర్సిటీ ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య అన్నారు. ఈ నెల చివర తన ఉద్యోగ విరమణ నైపథ్యం, విశ్వవిద్యాలయ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు డాక్టర్ ఎస్.సుజాత అధ్యక్షతన, విశ్వవిద్యాలయ అతిథి గృహంలో ఏప్రిల్ 25 మధ్యహ్నం నిర్వహించిన ముందుస్తు ఉద్యోగ విరమణ సన్మాన సభలో, సన్మాన్ని స్వీకరించి మాట్లాడారు. సుమారు 4 దశాబ్దాల ఉద్యోగ జీవితంలో వివిధ హోదాలలో, వివిధ కార్యాలయాలలో, కాలేజీలలలో పని చేసిన అనుభవాన్ని పంచుకున్నారు. విశ్వవిద్యాలయానికి ఋణ పడి ఉంటానన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛాలతో గెజిటెడ్ అధికారుల సంఘం తోట రాజయ్య దంపతులను సన్మానించారు.

# మలేరియా నియంత్రణ మనందరి బాధ్యత

## కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి



**వరంగల్ వాయిస్, పోచమ్మ మైదాన్ :** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది భాగస్వామ్యంతో శుక్రవారం వరంగల్ పోచమ్మ మైదాన్ కూడలి నుంచి కెమిస్ట్రీ భవన్ వరకు ప్లకార్డ్స్ చేత పట్టుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వరంగల్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావులు జెండా ఊపి ప్రారంభించారు. తరువాత పోచమ్మ మైదాన్ కెమిస్ట్రీ భవన్ లో జరిగిన అవగాహన సదస్సులో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి మాట్లాడుతూ ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం నినాదం "మరింత పట్టుదలతో సమిష్టి కృషి ద్వారా సమాజ భాగస్వామ్యంతో 2030 సంవత్సరం వరకు మలేరియా రహిత సమాజాన్ని సాధించే దిశగా" చర్యలు చేపట్టాలని తెలిపారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని గత అనుభవాల దృష్ట్యా వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో మలేరియా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని, ఇంటింటి జ్వర సర్వేలు చేపట్టి వ్యాధి పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆచార్య, ప్రకాష్, విజయ్ కుమార్, అర్చన, వైద్యాధికారులు భరత్, యశస్విని, అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య, డీఎంఓ రజిని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇంచార్జి అసిస్టెంట్ మలేరియా, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రభుకు సన్మానం



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** స్థానిక ప్రెస్ క్లబ్ (డబ్ల్యూజేఐ) అధ్యక్షుడిగా నూతనంగా ఎంపికైన అంబాల ప్రభాకర్ (ప్రభు)ను శుక్రవారం జమ్మికుంట అభి శ్రీ ఫౌండేషన్ కార్యాలయంలో జాతీయ క్రీడాకారులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వంతడుగుల రఘు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబాల ప్రభాకర్ (ప్రభు) ఆర్టిస్ట్ గా, అంతర్జాతీయ క్రీడాకారులుగా, సామాజిక కార్యకర్తగా, అనేక రంగాల్లో సేవలు అందించారన్నారు. రెండున్నర దశాబ్దాలుగా జర్నలిస్టు గా వివిధ పత్రికలలో, వివిధ టీవీ ఛానళ్లలో పని చేయడమే కాకుండా జర్నలిస్టు సంఘంలో విశేష సేవలు అందించి ఎంతో మంది గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడి సాధించిన ఘనత ఆయనకు ఉందని తెలిపారు. భవిష్యత్తు లో జర్నలిస్ట్ సమస్యలపై పోరాడి వాళ్లకు అండగా ఉంటూ గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలాల ముత్యం రెడ్డి, శనిగరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ దాతకు సన్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** లక్ష్మీగణపతి సహకార పరపతి సంఘం కాశిబుగ్గ చలివేంద్రంలో "22వ" రోజు సంబారి మల్లేశం– రమాదేవి (సీర్స్ టైలర్) దంపతులు వారి తల్లిదండ్రులు :– కీ శే సంబారి నర్సయ్య – వెంకటమ్మ జ్ఞాపకార్ధంగా శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్, కోశాధికారి దుస్సా కృష్ణ, సహాయ కార్యదర్శి మండల చంద్రశేఖర్, క్యాతం శ్రీనివాస్, వంగరి రవి, బండారి రాజేశ్వరరావు, లకుం భాస్కర్, కూరపాటి సతీష్ కుమార్, అరికాల శ్రీనివాస్, వంగ ఐలయ్య, కోట నరేష్, కమలాకర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కదులుదాం

## గందె వెంకటేశ్వర్లు పిలుపు



**వరంగల్ వాయిస్, పరకాల:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో, ఏప్రిల్ 27న వరంగల్‌లోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు పరకాల నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు నిబద్ధతతో, ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినప్పటికీ, ప్రస్తుతం కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలంటే, బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రజతోత్సవ సభలో పరకాల నియోజకవర్గానికి చెందిన మండలాలు, గ్రామాల ప్రజలు గులాబీ దండై పెద్ద ఎత్తున హాజరై బీఆర్ఎస్ శక్తిని మరోసారి చాటి చెప్పాలని గందె వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు.

# ఉపాధి హామీ కూలీలకు రూ.307 వేతనం చెల్లించాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులకు హాజరయ్యేలా చూసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శీను సూచించారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.307 వేతనం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో మేన శీను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నడికూడ, పరకాల, కమలాపూర్ మండలాల ఎంపీడీఓలు, ఏపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు హాజరయ్యారు. కూలీల అటెండెన్స్‌ను ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా నమోదు చేస్తున్నారా లేదో వారానికి ఒకసారి తనిఖీ చేయాలని ఆదేశించారు. టెక్నికల్ అసిస్టెంట్లు పని మొదటిరోజే కొలతలు చూపించి, చివరి రోజు పూర్తి వివరాలు నమోదు చేసి అదే రోజు మండల కంప్యూటర్ సెంటర్‌కు అప్పగించాలని తెలిపారు. ఇంజినీరింగ్ కన్సల్టెంట్ కొలతలకు అనుగుణంగా పనులు జరిగాయా లేదో స్క్రూటినీ చేయాలని సూచించారు. కంప్యూటర్ ఆపరేటర్లు ప్రతిరోజూ అందిన ఎంబీలను అదే రోజు చెల్లింపులు చేయాలన్నారు. ఏపీఓలు ప్రతిరోజూ కనీసం ఒక్క పని ప్రదేశాన్ని తనిఖీ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ రావు, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓలు గుండె బాబు, గజ్జెల విమల, ఏపీఓలు ఇందిర, విద్యాపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని ఖండిద్దాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులను ప్రతి ఒక్కరూ ఖండించాలని పలువురు ప్రజాసంఘాల నాయకులు అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ లో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (అయిప్సో), అరసం, ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరమ్ వరంగల్, హనుమకొండ జిల్లాల సంయుక్త ఆధ్వర్యంలో ఉగ్రవాదుల కాల్పులలో మృతి చెందిన వారికి కొవ్వొత్తులను వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించాలని, ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేశారు. డీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి సోమయ్య, అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ, అయిప్సో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీహరి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, న్యాయవాది వేణుగోపాల్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, అరసం జిల్లా అధ్యక్షుడు నిధి, మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సదాలక్ష్మి, డాక్టర్ ఎం.సారంగపాణి, సీపీఐ జిల్లా నాయకులు నేదునూరి రాజమౌళి, వేల్పుల సారంగపాణి, బి.ప్రవీణ్ కుమార్, ఎండీ.రఫి, ఉస్మాన్ పాషా, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి ప్రభుత్వ బడి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అణగారిన వర్గాలు, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.నరసింహారావు తెలిపారు. ప్రస్తుతం జన జీవనం భారంగా మారిన నేపథ్యంలో, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నప్పటికీ, అధిక ఫీజుల భారం కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో సంస్థాగత మార్పులు, ఉపాధ్యాయుల్లో వచ్చిన నైపుణ్యాల మెరుగుదలలు గమనార్హమైనవని, వేసవి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు విశ్రాంతిని త్యజించి ప్రతి ఇంటికీ వెళ్లి తమ పాఠశాలలో చోటు చేసుకున్న సానుకూల మార్పులను వివరించి, తల్లిదండ్రుల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నారని చెప్పారు. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చేందుకు ఆసక్తి చూపుతున్నారని, భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య భారీగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండవ రోజైన శుక్రవారం, టీ. బంజరు, డోర్నకల్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఉపాధ్యాయ బృందం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎన్. అప్పిరెడ్డి, కె.శంకర్, జి.మంజులత, ఎస్.శ్రీనివాస్, ఎ.రాంనాయక్, వి.శేషుకుమారి, ఎస్.వసంతరాణి, జి.బిచ్చా, ఎ.రమేష్, కె.రవికుమార్, జే.కమల, శాయబ్ అలీ, బి.సీతారాములు, ఎం.శ్యామల మాలతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు పాల్గొన్నారు.

# మతోన్మాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి




**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాశ్మీర్ లో టూరిస్ట్ లపై మూకుమ్మడిగా హింసకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, మతోన్మాదాన్ని రూపుమాపాలని, ప్రజలందరూ మతాలకతీతంగా శాంతియుతతో ప్రజల కలిసిమెలిసి జీవించాలని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి కోరారు. కాజీపేటలోని ఏఆర్ఆర్ నగర్ సీపీఐ శాఖ మహాసభ రాసమల్ల దీన అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ కాజీపేట మండల మహాసభ ఈనెల 30న మడికొండలో జయప్రదం చేయాలని, వచ్చేనెల మే 26, 27 తేదీలలో జరగబోయే సీపీఐ జిల్లా హనుమకొండ రెండో మహాసభలను అధిక సంఖ్యలో మండల కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల కార్యదర్శి మునిగాల భిక్షపతి, మండల సహాయ కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్, హనుమకొండ జిల్లా బీఓసీ బిల్డింగ్ నిర్మాణ కాంట్రాక్షన్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాస మల్ల కుమార్, సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు రాసమల్ల దీన, సుదర్శన్, ఎర్ర జయ, సీనియర్ నాయకులు బరిగెల కుడి స్వామి పాల్గొన్నారు. అనంతరం ఏఆర్ఆర్ నగర్ శాఖ కార్యదర్శిగా సాలకుల స్వరూప, సహాయ కార్యదర్శిలుగా ఈసంపెల్లి సాల్ మోహన్, రామంచ స్వరూప, కోశాధికారి బరిగెల కుడి స్వామి, ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా ఈ మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన వరంగల్ న్యాయవాదుల సంఘం సభ్యులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా గురువారం బాధ్యతలు చేపట్టిన డా. కె.పట్టాభిరామారావును శుక్రవారం మర్యాదపూర్వకంగా వరంగల్ న్యాయవాదుల సంఘం సభ్యులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలుస సుధీర్, జనరల్ సెక్రటరీ డి. రమాకాంత్, వైస్ ప్రెసిడెంట్ మైదం జయపాల్, జాయింట్ సెక్రటరీ ముసిపట్ల శ్రీధర్ గౌడ్, లేడీ జాయింట్ సెక్రటరీ రేపూరి శశిరేఖ, లైబ్రరీ సెక్రటరీ కిషోర్ కుమార్, ట్రెజరర్ సిరుమల్ల అరుణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ శివప్రసాద్, 20 ఇయర్స్ సీనియర్ ఈసీ ఇజ్జగిరి సురేష్, 10 ఇయర్స్ సీనియర్ ఈసీ కలకోట్ల నిర్మలా జ్యోతి, ఈసీ మెంబర్లు మర్రి రాజు, ఎం. మహేందర్, ఎం. మేఘనాథ్, తోట అరుణ పాల్గొన్నారు.

# సుర్జిత్ నగర్ అభివృద్ధే లక్ష్యం

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 31వ డివిజన్ లోని సుమారు కోటి రూపాయలతో సూర్జిత్ నగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ పనులJI మేయర్ గుండు సుధారాణి , వరంగల్ నగరపాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు లతో కలిసి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం సుర్జీత్ నగర్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రతి గల్లి గల్లి తిరుగుతూ సుజిత్ నగర్ వాసుల సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. 31 డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణం చేపడతామని అన్నారు. సుజిత్ నగర్ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలన్నారు. సుర్జీత్ నగర్ కు ఎమ్మెల్యే నిధుల నుంచి 70 లక్షలు, వరంగల్ ఎంపీ కడియం కావ్య నిధుల నుంచి 30 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ గుత్తేదారు రాజారావు, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు వేల్పుల మోహన్ రావు, 31వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అంకేసరపు సురేందర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్ రెడ్కర్, కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈఈ రవికుమార్, సుబేదారి సబ్ ఇన్ స్పెక్టర్ ఫణికుమార్, ఏఈ సరిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్




మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు– తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెంట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మోహన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.




## పెద్దలకు మాత్రమే

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్దంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని. దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కవ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తోలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు– నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టు–కున్నారు. మరి అంచనాలు హిట్ 3 ఏ మాత్రం అందుకుంటదో మరోక వారం రోజుల్లో తెలుస్తుంది.



## కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు

**సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర**



కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు. ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు– నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు–ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.

## సూర్యతో మరోమారు

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు–న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ– నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది. సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, ఏప్రిల్ 25, 2025

# అంబేద్కర్ పై మొసలి కన్నీరు

- ఆయనను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ దే
- ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని, ఆయన ఆశయాలను తుంగలో తొక్కి నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య ఆరోపించారు. అంబేద్కర్134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బన్న ప్రభాకర్ అధ్యక్షతన శుక్రవారం సుస్మిత గార్డెన్స్ లో జిల్లా స్థాయి సెమినార్ నిర్వహించారు. ఈ సదస్సులకు ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, మాజీ మంత్రి గుండె విజయ రామారావు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తోందన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోందన్నారు. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతి చేసిందన్నారు. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బీజేపీ కృషి చేసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించిందన్నారు. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసిందన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఇంచార్జి రామిండ్ల బాబురావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, బీజేపీ సీనియర్ నాయకులు జన్ను ఆరోగ్యం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, టి.అంబేద్కర్, వర్ధన్నపేట వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా పదాధికారులు, మోర్చా పదాధికారులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.




# నీడ తెరల ఏర్పాటు

- నగర మేయర్ గుండు సుధారాణి
- అదాలత్ ప్రాంతంలో క్షేత్ర స్థాయి పరిశీలన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వాహన దారుల సౌలభ్యం కోసం నీడతెరలను ఏర్పాటు చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. హనుమకొండ పరిధిలోని అదాలత్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నీడ తెరలను మేయర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రతి రోజు ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుతున్న క్రమంలో నగర పరిధిలోని ముఖ్య కూడళ్లలో వాహన దారులకు ఎండ నుంచి ఉపశమనం కోసం నీడ తెరలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సిగ్నల్ పాయింట్స్ వద్ద రెడ్ సిగ్నల్ పడినపుడు నిరీక్షించాల్సిన అవసరం ఉంటుందని ఎండ తీవ్రతల నేపథ్యంలో రక్షణ కోసం జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో నీడ తెరలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. హనుమకొండ ప్రాంతంలోని ప్రధాన కూడళ్లైన అదాలత్ జంక్షన్, పోలీస్ హెడ్ క్వార్టర్ జంక్షన్, అశోక జంక్షన్, ములుగు రోడ్ జంక్షన్, కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ తో పాటు వరంగల్ ప్రాంతంలోని పోచమ్మ మైదాన్, కాశీబుగ్గ, హెడ్ పోస్టాఫీస్ జంక్షన్ లలో వీటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అవసరం మేరకు ఇతర ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయనున్నట్లు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ రవి కుమార్, డీఈలు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, ఏఈ హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు మోక్షం

- భూభారతితో అప్పీలు వ్యవస్థ
- 30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**వరంగల్ వాయిస్, ములుగు :** ధరణి కారణంగా ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం వెంకటాపురం మండలం పాత్రాపురం గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని ఆరోపించారు. ఏ తప్పూ చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ చెక్కులను 15 మంది లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అప్పలనాయుడు, తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్, స్థానిక అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- హాజరైన 2002-03 బ్యాచ్ విద్యార్థులు

**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా అబ్బాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి 2002–03 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని చాటుతూ "గెట్ టుగెదర్" పేరుతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా తమ చిన్ననాటి గురువులను సన్మానించారు. ఈ వేడుకకు గురువులు వీరయ్య, జనార్ధన్, సంపత్, రామకృష్ణ, సంధ్య, పర్వీన్, రాజకుమార్ తదితరులు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. దాదాపు 22 సంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకున్న పూర్వ విద్యార్థులు, ఒకరినొకరు చూసి ఆనందంతో పరవశించారు. 'ఒరే ఎలా ఉన్నావ్ రా..' అంటూ అలనాటి స్నేహబంధాలను గుర్తుచేసుకుంటూ, గురువుల చేత అనుభవించిన బెత్తం దెబ్బల జ్ఞాపకాలను సంతోషంగా పంచుకున్నారు. గురువులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తమ తల్లిదండ్రులను, కుటుంబాలను గౌరవించాలని, ప్రతి పనిని భగవద్భావంతో చేయాలని సూచించారు. పాజిటివ్ దృక్పథంతో జీవించాలనీ, అందరూ క్షేమంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించిన పూర్వ విద్యార్థులకు గురువులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, కిషన్, అరుణ, సునీత, సుమలత, కవిత, శిరీష, సురేందర్, ఆనంద్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com